మహాత్మా గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: స్వాతంత్ర సాధనకు అహింస మార్గంలో అలుపెరగని పోరాటం చేసిన యోధుడు జాతిపిత మహాత్మ గాంధీ భారత ప్రజల గుండెల్లో ఎన్నటికీ నిలిచే ఉంటారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. సోమవారం ఆమె మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి ఘన నివాళులర్పించారు. అనంతరం లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సెంట్రల్ పార్క్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్టాలిన్, బీశెట్టి వసంతలక్ష్మి, బిఫెన్ కుమార్ జైన్, జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, డిసి (ఆర్) ఫణి రామ్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజనీర్లు, ఇతర జీవీఎంసీ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కూర్మన్నపాలెం: అగనంపూడి సత్రం సెంటర్‌లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. దువ్వాడ శాంతి భద్రతల సీఐ శ్రీనివాసరావు, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానంద శర్మలు విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో చిత్తా రామారావు, ప్రజావేగు పట్టా రామ అప్పారావు, శివాలయం గజేంద్ర, చిత్త సన్యాసరావు, మేడిశెట్టి గణేష్, ముత్యాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



సింహాచలం: గ్రేటర్ విశాఖ వాడవాడల పూజ్య బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానంలో ఈఈ శ్రీనివాసరాజు, ఎన్.ఎస్.టి.ఎల్ లో డైరెక్టర్ డాక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్, 91, 92 వార్డుల్లో జి.వి.ఎమ్.సి కో ఆప్షన్ మెంబర్ బెహర భాస్కరరావు, 98వ వార్డుల్లో అడవివరం కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు గాంధీ నగర్‌లో కర్రి అప్పలస్వామి, గ్రంథాలయాధికారి ఎన్.వి నరసింహం తదితరులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భీమిలి: భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆజాద్ కి అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా దేశం నా మట్టి కార్యక్ర మంలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల మట్టిని సేకరించి వారికి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం రేఖవానిపాలెంలో గల పారిశు ధ్య కార్మికులు అయిన మల్లేటి రాంబాబు, ఉత్తాడ అప్పన్నలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గంలో గల వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని కండ్రుమ్ గ్రామపంచాయతీ కేంద్రంలోని సోమవారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, ఆ పంచాయతీ సర్పంచ్ కిముడు హరి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పాలకవర్గ వార్డు సభ్యులు కె.గోవర్ధన్, ముత్తం కిరణ్, కోర్ర రఘు నాథ్, మటం రాజు, పాంగి కుమన్, పాంగి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 60వ వార్డు గొల్లపాలెం మార్కెట్ వద్ద గల గాంధీ విగ్రహానికి సోమవారం విశాఖపట్నం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అరాచక పాలన్ని అంతం చేయాలని అన్నారు. నిజాయితీపరుడు నారా చంద్రబాబునాయుడుకి న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పెదబయలు: మండల కేంద్రంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు వర్తక సంఘ ఆధ్వర్యంలో గాంధీజీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వర్తక సంఘం సీనియర్ నేత లొట్టి రామ్మూర్తి చేతుల మీదుగా జెండా ఎగరవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు ఎల్.చిన్ని, పల్టాసింగి భాస్కరరావు, బాబ్జి రాధాకృష్ణ, చిరంజీవి, జాన్ అబ్దుల్లా, విగ్రహ దాత ఆబోతుల అప్పారావు, అర్జున్ పాల్గొన్నారు.

విశాఖ : దేశం అభివృద్ధి సాధించడమంటే పెద్ద భవనాలు, రహదారులు పరిశ్రమలు మాత్రమే కాదని, పౌరుల్లో నైతికత, దేశభక్తి ఉండాలని ఏ.ఐ.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ అన్నారు. గాంధీజీ 102వ జయంతి సందర్భంగా ఆదివారం హెచ్.బి. కాలనీ జంక్షన్లో సిపిఐ 15, 16 వార్డుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్రంలో బిజెపి పాలనలో దేశంలో యాంత్రికత ఎంత పెరుగుతుందో తాంత్రికత కూడా అంతే పెరుగుతోందని అన్నారు. మహాత్ముడి స్ఫూర్తిని, ఆలోచనలను సమాజంలో సజీవంగా నిలపడమే దేశ సార్వభౌమాధికారానికి , భిన్నత్వంలో ఏకత్వానికి రక్షణ కవచమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ విశాఖ జిల్లా సమితి సభ్యులు పడాల గోవిందు, స్థానిక నాయకులు ఎన్ మధు, రెడ్డి రావి, అశోక్, నర్సింగరావు, వై ఆర్ కె రెడ్డి, నాగు, సూరిబాబు మున్న, రూప్తి తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: గాంధీ జయంతి సందర్భంగా వాసవీ క్లబ్, వాసవి వనిత క్లబ్ వి216 ఎ రీజన్-6 ఆధ్వర్యంలో సోమవారం మాడుగులలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాడుగుల సెయింట్‌ఆన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కూరగాయలు, రొట్టెలు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిసి శ్రీనాథు శ్రీనివాసరావు, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సర్వారావు, క్లబ్ సభ్యులు, వనిత క్లబ్ అధ్యక్షురాలు పుట్టా మాధవి, క్లబ్ సభ్యులు నవీన్, క్రాంతి, రాంబాబు, స్వాతి పాల్గొన్నారు.

యస్.రాయవరం: మండలంలో పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. యస్.రాయవరంలో సర్పంచ్ భూపతి అప్పారావు, తిమ్మాపురంలో సర్పంచ్ కర్రి సత్యనారాయణ, చిన్నగుమ్ములూరులో సర్పంచ్ గాడి బుజ్జిలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లక్కోజు ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండల పరిషత్ కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గొల్ల బాబూరావు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. నక్కపల్లి మేజర్ పంచాయితీ వద్ద మహాత్మా గాంధీ నూతన ఏర్పాటు చేసిన విగ్రహాన్ని రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాలు సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి గ్రామ సర్పంచ్ నేతల జయరత్న కుమారి, జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, ఏవో సీతారామరాజు, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, వైఎస్ ఎంపిపి వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, వైకాపా నాయకులు అల్లాడ కొండబాబు, పొడగట్ల పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మహాత్ముడు గాంధీజీ కలలు కన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ నీలవేణి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ తదితరులు పాల్గొనగా కొత్తూరులో సర్పంచ్ సీతయ్య, ఉప సర్పంచ్ నరేంద్రల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించి కేకు కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: వంద సంవత్సరాల క్రిందటి కంటే నేటి ప్రస్తుత యుద్ధ వాతావరణంలోనే గాంధీ అహింసా మార్గానికి అధిక ప్రాధాన్యత ఉందని, గాంధీ మార్గమే ప్రపంచానికి శాంతియుత పరిష్కారాలు చూపగలదని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన మహాత్మా గాంధీ 154వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గాంధీ మార్గం సత్యం, ధర్మం, అహింసలపై ఆధారపడిందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపగలిగిన శక్తి గాంధీ మార్గానికి ఉందని పేర్కొన్నారు. గాంధీ చూపిన సత్యం, ధర్మం, అహింసను మనస్ఫూర్తిగా ఆచరిస్తే సమాజంలో విలువలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయండి

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర – అరకులోయ: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. అరకులోయ ఎంపీటీసీలు, వైసీపీ ముఖ్య నాయకులతో సోమవారం సోమవారం అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అధ్య క్షతన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని చెప్పారు. దీంతోపాటు వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుంబ్రిగుడ జెడ్పీటీసీ చటారి జానకమ్మ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, అరకు దుంబ్రిగుడ, ఎంపీపీలు రంజిపల్లి ఉషారాణి, బాకా ఈశ్వరి, ఎంపిటీసిలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర – ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి కాంతారు మోహన్, సభ్యులు బి.శ్రీనులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు పిలుపునిచ్చిన జర్నలిస్టుల సేవ్ డేను స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలో మహాత్మ గాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డులు పట్టుకుని స్థానిక పాత్రికేయులు నిరసన తెలిపారు. జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కరించాలని, జర్నలిస్టులపై దాడులు అరి కట్టాలని పలు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా చైర్పర్సన్ అరబిరు సుభద్ర, ఎంపీడీఓ, సీనియర్ అసిస్టెం ట్‌లకు జర్న లిస్టులు ఎదుర్కొంటున్న సమ స్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్య దర్శి కాంతారు మోహన్, సభ్యులు బి.శ్రీను, ప్రెస్ క్లబ్ గౌరవఅధ్య క్షులు కూడ మోహన్, ఎస్.శంకర్, జి.కోటిబాబు, కె.ఈశ్వర్, కె.అనిల్, ఆర్.భూష ణం, వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ, వర్తకసంఘం అధ్య క్షులు ఎస్.ప్రసన కుమార్, సీపీఎం పార్టీ నాయకులు ఎస్.గాశిరం పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను పరిరక్షించండి

ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విమల

విశాలాంధ్ర – పెందుర్తి: గాంధీ జయంతిని పురస్క రించుకొని రాజ్యాంగ హక్కులను పరిరక్షించండి, ప్రజాస్వామ్య విలువలను కాపాడండి అని ఏపీ మహిళ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విమల నినదించారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పెందుర్తి ఎం.పి.డి.ఓ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా నడయాడినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని జాతి పిత మహాత్మా గాంధీ పేర్కొన్నారని, అయితే గాంధీజీ కన్న కలలు కల్లలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేసారు. దేశ వ్యాప్తంగా మహిళలకు రక్షణ కరువైందని, పోరాడి సాధించుకున్న మహిళా చట్టాలను పటిష్టంగా అమలు పరచడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళల్ని నగ్నంగా నడి రోడ్డుపై ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. ప్రభుత్వ గణాంకాలు ప్రకారం ప్రతీ 40 నిమిషాలకు ఓ అత్యాచారం, ప్రతి గంటకు ఇంట, బయట మహిళలు హింసకు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపి మహిళ సమాఖ్య పెందుర్తి ఏరియా కార్యదర్శి అంపవల్లి అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఎంఎ బేగం, జిల్లా నాయకులు కె.వనజాక్షి, పెందుర్తి ఏరియా సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.అరుణ, ఎ.అన్నపూర్ణ, పి.రమణమ్మ, అనురాధ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగాభవాని

విశాలాంధ్ర – నర్సీపట్నం: వ్యవసాయ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.గంగాభవాని అన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా రైతు సంఘం ఆధ్వ ర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన ంతరం డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కు నివాళులర్పి ంచారు. డాక్టర్ స్వామినాథన్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. వ్యవసాయ రంగానికి, ఆహార భద్రతకు, దేశ స్వావలంబనకు ఆయన చేసి కృషి చిరస్మరణీయమన్నారు. ఆహార భద్రత సాధించడానికి ఇతర దేశాలకు పంటలను ఎగుమతి చేయగల సామర్థ్యం పొందడానికి బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. రైతు పండించిన పంటలు పెట్టుబడి ఖర్చు క్వింటాకి వెయ్యి రూపాయలు అయితే 1500 ద్వారా కల్పించినప్పుడే రైతు బతుకుతాడని ఆత్మ హత్యల పరంపర ఆగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి.గురుబాబు, మాకిరెడ్డి రామునాయుడు, లక్ష్మి పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సీపీఐ పోటీ

జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర – జికేవీధి: రానున్న ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం నుండి సిపిఐ పార్టీ బరిలో ఉంటుందని అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ వెల్లడించారు. సీపీఐ మండల సమితి సమావేశం సోమవారం జికేవీధి మండలం దారకొండ కాలనీలో కామ్రేడ్ కంకిపాటి సత్తిబాబు అధ్యక్షతన నిర్వహి ంచారు. ముందుగా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం నుండి సిపిఐ పార్టీ బరిలో ఉండటం ఖాయమన్నారు. ఇప్పటి నుండే పార్టీ ప్రజా సంఘాలు ప్రతిష్టంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, సీపీఐ సీనియర్ నాయకులు దేశగిరి కృష్ణపడాల్, రైతు సంఘం కార్యదర్శి రామారావు, మార్కు రాజు, గోవింద్, టీస్ బాబు, భగవాన్, చిన్నయ్యపడాల్ తదితరులు పాల్గొన్నారు.

దళితుడిపై పోలీసుల దాష్టీకం

విశాలాంధ్ర – పద్మనాభం: కోడిపుంజును దొంగలించారని ఇద్దరు దొంగలను పోలీసులు కొట్టి కాలు విరిచేశారని స్థానిక సీఐ ఎం.సన్యాసినాయుడు సోమవారం తెలిపారు. మండలంలోని భాందేవపురం గ్రామానికి చెందిన ఇందుకూరు రాజబాబుకు చెందిన ఒక కోడిపుంజును అదే గ్రామానికి చెందిన బాందేపురం పాపు గాలి, ఎర్ని బాబులు దొంగలించారని గత నెల 29న పద్మనాభం పోలీసులకు ఫిర్యాదు చేశారని, వీరిని విచారణ పేరుతో ఇద్దరు దొంగలను హింసించారు. నిందితులను మూడురోజులుగా పోలీస్ స్టేషన్‌కు రమ్మని పిలిచి సాయంత్రం పంపిస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన కొంతమంది పెద్దల సహకారంతో వారిని ఆదివారం రాత్రి 10 గంటలకు వదలాల్సి ఉంది. రాత్రి 11 గంటల సమయం మించినప్పటికీ ముద్దాయిలు పంపించలేదు. వెళ్లిన బంధువుల్ని లోపలికి అనుమతించలేదు. ఇంతలోనే ఒక ముద్దాయి బందేపురం పాపు పెద్ద కేకలు పెట్టి ఏడుపు వినిపించడంతో అక్కడ ఉన్న బంధువులు బయట ఉన్న పోలీసులు లాక్కువెళ్లారు. అప్పటికే కాలు విరిగి స్పృహ కోల్పోయారు. దీనికి స్పందించిన బంధువులు 108 సహకారంతో విజయనగరం మహారాజా హాస్పిటల్‌కి తరలించారు. ఈ సంఘటనతో పలువురు మహిళలు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ముట్టడించారు. అప్పటికే క్రైమ్ పోలీసులు సతీష్, శ్రీనివాసులు గోడ దూకి పరారయ్యారు. క్రైమ్ ఎస్ఐ మల్లేశ్వరరావు పట్టించుకోలేదు. పోలీసులకు కఠినమైన శిక్ష విధించాలని బాధితులు కోరారు.

ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెండ్

పద్మనాభం పోలీస్ స్టేషన్‌లో ఒక ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసినట్టు సీపీ రవిశంకర్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. దొంగతనం కేసులో ముద్దాయిని స్టేషన్‌కు పిలిచి విచారణ పేరుతో ముద్దాయి కాలు విరొగ్గొట్టారని ప్రాథమిక విచారణలో తేలడంతో ఇద్దరు కానిస్టేబుళ్లతోపాటు, ఎస్ఐని సస్పెండ్ చేసి, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు సీపీ తెలిపారు.

వైద్య రంగంలో వినూత్న మార్పులు

మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర – ఆనందపురం: వైద్యరంగంలో వినూత్నమైన మార్పులు తీసుకొస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఆనందపురం మండలం సొంత్యాం గ్రామపంచా యతీలో 6.67 కోట్లతో ఆయుర్వేదిక్ వైద్యశాల లేబరేటరీ ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 15 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి భావి భారత వైద్యులను తయారు చేయడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. మల్లికార్జునరావు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ పి.జగదీశ్వరరావు, ఈఈ ఏపీఎస్ఐ ఎండీసీ నాయుడు, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్, డాక్టర్ పద్మావతి, శ్రీదేవి, ఆర్డీవో భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఇల్లాపు వెంకట జగన్, రౌతు శ్రీను, జిల్లా పంచాయతీ వింగ్ అధ్యక్షులు లంక రాంబాబు, సచివాలయం కన్వీనర్లు కోరాడ వెంకటరమణ, చెల్లారావు నాగమణి, ఎంపీటీసీ పల్లాదుర్గ, తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

4న ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు సమావేశం

విశాలాంధ్ర – మల్కాపురం: ఎన్ఎఫ్ఐడబ్ల్యు పశ్చిమ నియోజకవర్గం సమావేశాన్ని పారిశ్రామిక ప్రాంతం పరిధి మల్కాపురం సిపిఐ గ్రామ మండల్‌లో బుధవారం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి గుడాల జయ తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశానికి ఎన్ఎఫ్ఐ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అత్తిలి విమల హాజరవుతారని తెలిపారు.

బాధితుడికి అండగా జనసేన

విశాలాంధ్ర – ఆనందపురం: ఇటీవల కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆనందపురం మండలం పొడుగుపాలెం గ్రామానికి చెందిన చందక రవికి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి జనసేన పార్టీ తరఫున భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాఖరి శ్రీనుబాబు, చంద్రరావు, మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, గోవింద్, కోరుకొండ మూర్తి, కుప్ప రామలక్ష్మి, రాజశేఖర్, మీసాల నాగేశ్వరరావు, ప్రశాంత్ కుమార్ నాయుడు, రాంపల్లి సురేష్, కిరణ్, రాజు పాల్గొన్నారు.

గాంధీ ఆలోచన విధానాలను యువత అలవరచుకోవాలి



విశాలాంధ్ర – విశాఖ సిటీ: గాంధీజీ ఆలోచన విధానాలను యువత అలవర్చుకోవాలని ఆంధ్ర యూనివర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అన్నారు. గాంధీ అధ్యయన కేంద్రంలో "ఎమర్జింగ్ గ్లోబల్ ఆర్డర్ - రెలెవెన్స్ అఫ్ గాంధీయన్ థాట్స్ " అనే రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. నేడు ప్రపంచంలో చోటు చేసుకుంటున్న అనేక పరిణామాలను నిశ్చలంగా గమనించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. గాంధీ జీవితం మానవాళికి ఒక మంచి సందేశం ఇచ్చిందన్నారు.

స్వచ్ఛత జీవన విధానం కావాలి



విశాలాంధ్ర – కశింకోట: స్వచ్ఛత అందరి జీవన విధానం కావాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అనకాపల్లి ప్రాంతీయ కశింకోట శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని బుచ్చయ్య పేట పంచాయతీలో స్వచ్ఛతా హీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు టి.ఆనంద్ మాట్లాడుతూ చెత్తను ఇళ్ల బయట పడేయటం వల్ల రోజుల తరబడి నిల్వ ఉండి దోమలు, ఈగల వృద్ధికి దోహదమవుతుందన్నారు. ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోన నాయుడు, బ్యాంకు మిత్ర సభ్యులు వై.సత్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర – పాయకరావుపేట: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ వైస్ ఎంపిపి గొర్రెల రాజబాబు, తుని, పాయకరావుపేట తాపీ పనివారుల సంఘం గౌరవ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. వీరు చేస్తున్న దీక్షకు టిడిపి నాయకులు యాళ్ళ వరహాలబాబు, దేవవరపు వెంకట్రావు, మలిపెద్ది వెంకటరమణ, బత్తిన అచ్చిరాజు తదితరులు మద్దతు పలికారు. ఈకార్యక్రమంలో గొల్లవల్లి నాగు, దేవవరపు ఆనంద్‌కుమార్, కలిగట్ల శ్రీను, సుంకర సూరిబాబు, బోయిడి శ్రీను, తలారి రాజా, భజంత్రీల శివ, వడాల కోటి, ముత్తి జగదీష్, నారపురెడ్డి నానాజీ, కోడూరు నూకరాజు, గంటా థామస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీ ఎంపీ అభ్యర్థి రేసులో సంఘ సేవకులు

- ఢిల్లీ స్థాయి నుంచే మంతనాలు
- అధికారిక ప్రకటనే తరువాయి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి: రావాలనుకున్న మనిషి వచ్చినప్పుడు ఆనందపడాలే తప్ప... ఆశ్చర్య పడకూడదు... రాననుకున్నారా... రాలేనను కున్నారా... ఈ సినిమా డైలాగ్ అచ్చు గుద్దినట్లు ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త ప్రధాన పార్టీ ఎంపీ అభ్యర్థి రేసులో ఉన్న అనకాపల్లికి చెందిన వ్యక్తికే చెందుతుంది. పారిశ్రామికవేత్తగా ఉంటూ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతస్థాయికి తీసుకువెళ్లి సహాయం అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం అందించడానికి ఒక ప్రజా ప్రతినిధి అయితే ఆ సేవలను మరింత స్థాయికి తీసుకువెళ్లే క్రమంలో భాగంగా వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా ప్రధాన పార్టీ నుంచి బరిలో నిలబడే విధంగా ఇప్పటికే ఢిల్లీ స్థాయి నుంచి మంతనాలు జరిపి టికెట్ కూడా కన్ఫామ్ చేసుకున్న పారిశ్రామికవేత్త ఇక బరిలోకి దిగడానికి సన్నద్ధమవుతున్నారు. రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించిన వారే.. నేడు నిజమా.? అవునా.? ప్రధాన పార్టీ ఎంపీ అభ్యర్థిగా రేసులో ఉన్నారా..? అని ఆశ్చర్యపోయేలా.. తన వ్యూహాలను రచించారు.

గ్రౌండ్ సిద్ధం – ఇక రంగంలోకి...

గడిచిన కొన్నేళ్లగా సామాజిక సేవ దృక్పథంతో గ్రామస్థాయి నుంచి పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి వరకు నిస్వార్థంగా ఆయన చేసిన సేవలతో ఇప్పటికే పూర్తి స్థాయిలో అభిమానులు, అనుచరులతో కూడిన ఆర్మీని సిద్ధం చేసుకున్నారు. దశాబ్దాల రాజకీయ నేపథ్యమున్న రాజకీయ నాయకునికి తీసిపోని విధంగా ఒక పూర్తిస్థాయి రాజకీయ నాయకుడి ఇమేజ్‌ను సంఘ సేవ చేస్తూనే సంపాదించుకోవడం ఈయనకు మాత్రమే చెల్లిందని రాజకీయ విశ్లేషకులు చెప్పడం విశేషం.

అంచనాలకు అందదు...

తాను విరివిగా చేస్తున్న సేవా కార్యక్రమాలు, గుప్త దానాలు, ఆలయాల అభివృద్ధి వంటి కార్యక్రమాలను బయట నుంచి చూస్తున్న వారికి ఆశ్చర్యంగాను విచిత్రంగానే ఉంటుంది.. ఇలా చేస్తే ఆయనకు లాభమేంటి... మరీ ఇంతలా చేయాలా అనే విమర్శ కూడా ఉంది... అయితే అవేవీ పట్టించుకోకుండా తాను నమ్మిన సిద్ధాంతం నేను బాగుండాలి నాతోపాటు అందరూ బాగుండాలి అనే ఆలోచనతో ముందుకు సాగుతూ ఎవరి అంచనాలకు అందకుండా.. అందరివాడిగా అందరితో ఆత్మబంధువుగా పిలవబడుతున్నారు...

ఏదేమైనా సమాజ అభివృద్ధిని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని కోరుకునే సమాజ సేవకులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావలసిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు, రావాలని ఆకాంక్షిస్తున్నారు..

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చోడవరం: న్యాయమైన విలేఖరుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏ.పి.యు.డబ్ల్యూ.జె.) పిలుపు మేరకు చోడవరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మహాత్మా గాంధీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి.వి.ఎం.నాయుడు మాట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ అందజేయాలని, చాలా కాలంగా ఎదురు చూస్తున్న విలేఖరులకు ఇళ్ళ స్థలాలు అందజేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యు.డబ్ల్యూ.జె. జిల్లా సంయుక్త కార్యదర్శి కోవెల శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు ఓరుగంటి రాంబాబు (ఈనాడు), వేపాడ జోజి(ఆంధ్ర జ్యోతి), కొప్పాక భాస్కర్(సాక్షి), శ్రీనాధు శ్రీనివాసరావు (వార్త), ప్రగడ శ్రీనివాసరావు(లీడర్), పి.వి.సత్యనారాయణ మూర్తి (విశాలాంధ్ర), ఎస్.వి.రమణ, సానా సతీష్, తానావరపు శ్రీనివాసరావు, సత్యనారాయణ పలువురు పాత్రికేయులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అధ్యక్షులు బత్తుల రామకృష్ణ, జగదీష్, రాయిపురెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ పాయక రావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సేవ్ జర్నలిజం డే కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేటలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నల్లబాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎపియుడబ్ల్యుజె జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు మాట్లాడుతూ అక్రిడేషన్ కార్డు మంజూరులో ఉన్న అడ్డంకులు తొలగించాలని, ప్రమాద భీమా, హెల్త్ ఇన్సూరెన్స్ స్కీములు సక్రమంగా అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, కరోనాతో మృతి చెందిన జర్నలిస్టులకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మంగవరం జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాయకరావుపేట ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షులు ఎన్వి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు వెలగా లోవరాజు, అధ్యక్ష, కార్యదర్శులు కుందూరు రాణా, ఎస్.లోవరాజు, జర్నలిస్టులు జీవిడి ప్రసాద్‌బాబు, జీవి రమణ, కె.జ్యోతిరాజు, రమేష్, పెదిరెడ్డి చంద్రశేఖర్, మురళి, కుమార్, రమణ, పల్లా ప్రసాద్, వెలగా ప్రసాద్, జి.శివప్రసాద్, సఖిలేటి రాము తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని పెదబయలు మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహానికి పెదబయలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొమ్మ కొండబాబు, కార్యదర్శులు సి హెచ్ మత్స్యరాజులు వినతి అందించారు. అక్రిడేషన్‌కు అడ్డుగోడలు పరిష్కరించాలని, జర్నలిస్టులకు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ సేవలను అమలు చేయాలని ,కరోనా సమయంలో చనిపోయిన జనరల్ లిస్ట్ కుటుంబానికి 5 లక్షల అందిస్తామని చెప్పిన టువంటి జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక వర్తక సంఘం నాయకులు భాస్కరరావు వార్డ్ మెంబర్ జీవన్ కుమార్, టిడిపి మండల నాయకులు వి. కొండయ్య. ఎల్. శ్రీనాథ్ కె. భూషణ్ రావు, అబ్దుల్లా ఎస్ .రవి. బి .రామారావు ,అలాగే మీడియా మిత్రులు చెండా చిట్టిబాబ ఎల్ విశ్వనాధం పి. పాల్గున ఎం అశోక్ కె. శ్రీనువాసు చంటి పూర్ణయ్య ఈశ్వరరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎంపిడిఒ, అలాగే ఎమ్మార్వో కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.

సీఎం సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర - నర్సీపట్నం: గొలుగొండ మండలం సీహెచ్. ఎర్రవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పట్నాల లవకుశ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. తదనంతరం, ఆ కుటుంబ సభ్యులు నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ని సంప్రదించగా, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పెట్ల ఉమా శంకర్ గణేష్ చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. దీనికి సంబంధించిన 2 లక్షల రూపాయల చెక్కును సోమవారం పార్టీ కార్యాలయంలో గొలుగొండ మండలం పార్టీ నాయకులు మరియు పెద్దల సమక్షంలో అందించారు.

మురుగు కాలువ కాదు... సిమెంటు రహదారి

విశాలాంధ్ర - చింతపల్లి :- స్థానిక రామాలయం వీధికి చెంది ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న సిమెంటు రహదారి నీరు నిలిచిపోవడంతో మురుగు కాలువను

తలపిస్తుంది. గడచిన కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, ఆ ప్రాంత ప్రజలు పలుమార్లు పత్రికల ద్వారానే గాక, పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్యను పరిష్కరించడంలో పాలకులు అధికారులు పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. మురుగు కాలువల నిర్మాణం చేపట్టినప్పటికీ రహదారిపై నిలిచిపోయే నీటిని కాలువలోకి వెళ్లేందుకు అణువుగా నిర్మాణాలు లేకపోవడంతో కాలువలలో ఉండవలసిన నీరు సిమెంటు రహదారిపై నిలిచిపోతుంది. దీంతో పాదాచారులు కాలువ మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఈ విషయమై విశాలాంధ్ర దినపత్రికలో కథనం ప్రచురితమైన నేపద్యంలో ఎంపీడీవో ఆశాజ్యోతి, ఈఓపిఆర్డి శ్రీనివాస్ లు గతంలో ఈ ప్రాంతాన్ని సందర్శించినప్పటికీ, నేటికీ సమస్య పరిష్కారం కాలేదు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

గాంధీ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - పెందుర్తి: మహాత్మ గాంధీ స్ఫూర్తితో, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి తనవంతు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైసిపి నగర అధికార ప్రతినిధి, నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, బిసి ఈ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు యతిరాజు నాగేశ్వరావు తెలిపారు. జీవిఎంసి 94వ వార్డు అప్పలనర్సయ్య కాలనీలో సోమవారం యతిరాజుల నాగేశ్వరావు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులకు అల్పాహారం ఏర్పాటు చేసి, పేదలకు చీరల పంపిణీ, వృద్ధులకు పండ్లు పంపిణీ సహా పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ శరగడం చిన అప్పలనాయుడు, వైసిపి నాయకులు పేడాడ రమణికుమారి, సుబ్బారావు, రవీంద్రభారతి, గోవింద్ పట్నాయక్, కంచిపాటి జగదీశ్, ప్రకాశ్, శ్రీనివాసరావు, డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొని నాగేశ్వరావు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. అంతకు ముందు నాయకులందరూ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

జనసేనలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - భీమిలి: జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంఛార్జి సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో జనసేన నాయకులందరూ తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ భీమిలి టిడిపి కార్యాలయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. అనంతరం నక్కా శ్రీధర్ ఆధ్వర్యంలో అప్పలరాజు సహకారంతో భీమిలి మండలం తాటితురు పంచాయితీలో 50 కుటుంబాల యువకులకు సందీప్ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రరావు, శాఖరి శ్రీనుబాబు, గుడివాడ కిరణ్, కొయ్య శ్రీనివాస్ రెడ్డి, నవిరి రాజు, శ్రీకాంత్, నానాజీ, కొండబాబు, హేమంత్, సూరి రెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛతా అరకు సక్సెస్

విశాలాంధ్ర - అరకులోయ : గాంధీ జయంతిని పురస్కరించుకొని అరకు కేంద్రంలో చేపట్టిన స్వచ్ఛతా అరకు కార్యక్రమం విజయవంతమైంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అరకు పురవీధుల్లో కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,స్వచ్ఛతా అరకు కార్యక్రమంలో భాగంగా రోడ్లను ఊడుస్తూ పరిశుభ్రతతోనే ఆరోగ్యం అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మ్యూజియానికి సమీపంలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ తరహా కార్యక్రమం చేయడం అభినందనీయమని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎక్కడెక్కడ అవసరం ఉన్నాయో అన్నిచోట్ల ఇటువంటి కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ చెప్పినట్లుగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి పేర్కొన్నారు. ఈ రెండు మూడు వారాల్లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి ప్రత్యేక బృందం ఈ ప్రాంతంలో పర్యటించనుందని తెలిపారు. ఆ ప్రాంతంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ దేవసేన, ఎండి గంధం చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

బారపల్లిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలో బారపల్లి గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని జనసేన కార్యని ర్వాహక సభ్యుడు సురేష్ ఆరోపిం చారు. టిడిపి

ప్రభుత్వం హయంలో ఏర్పాటుచేసిన మంచినీటి సౌకర్యం, తర్వాత నాలుగేళ్లు వైసిపి ప్రభుత్వం ద్వారా నడుస్తూ ఉంది కానీ అధికా రులు పట్టించు కోక పోవడం వల్ల మోటర్ మరమ్మతులకు గురై రెండు నెలలు గడుస్తున్న అధికారులు పట్టించుకో లేదన్నా రు.గ్రామస్తులు అందరూ కలిసి మంచినీటి సమ స్యని పంచాయతీ కార్యదర్శి వద్ద ప్రస్తావించగా బిల్లు నిధులు మంజూ రు చేస్తానని చెప్పారు.కానీ ప్రస్తుతం అమౌంట్ అయితే మేము పెట్టుకోలేమని మీనిధులు ఉంటే పెట్టుకున్న తర్వాత నిధులు గ్రాంట్ చేస్తామని సెక్రటరీ హామీ ఇచ్చారు .కానీ ప్రస్తుత ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అవుతాయని మాకు నమ్మకం లేదని వారు తెలిపారు. జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం తోబారపల్లి గ్రామంలో మంచినీటి సరఫరా చేయుటకు తన సొంత నిధులతో మరమ్మత్తులు చేస్తున్నట్టు పేర్కొన్నారు. గ్రామాలలో ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించని వైయస్సార్ ప్రభుత్వా న్నిరాబోయే రోజుల్లో బుద్ధి చెప్పే సమయం దగ్గర వస్తున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లెయిమ్ సెటిల్ అగ్రగామిగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీవిత బీమాకు సంబంధించి క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయడంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ సెటిల్మెంట్ లో అగ్రస్థానంలో ఉందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. అందుకున్న క్లెయిమ్‌లలో 97.9 శాతం సెటిల్ చేసి అత్యుత్తమ కస్టమర్ సర్వీస్‌ను అందజేస్తుందని చూపిస్తుందన్నారు. కస్టమర్‌లు మరియు వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను సంస్థ నెరవేరుస్తుందని ఈ సంఖ్యలు రుజువు చేస్తున్నాయి. కంపెనీ యొక్క 'క్లెయిమ్ ఫర్ ష్యూర్' కార్యక్రమం ద్వారా, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన తర్వాత 1 రోజులో అర్హత గల డెత్ క్లెయిమ్‌లు పరిష్కరించబడతాయని నిర్ధారిస్తుందన్నారు. 'క్లెయిమ్ ఫర్ ష్యూర్' సేవా కార్యక్రమంతో, కుటుంబ సభ్యుడిని కోల్పోవడం వల్ల కుటుంబాలకు కలిగే ఆర్థిక ఇబ్బందులను తగ్గించాలని ఐసిఐసిఐ ప్రోడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: పార్టీ బలోపేతానికి మండల స్థాయి నాయకులు క్షేత్రస్థాయి కార్యకర్తలతో సమిష్టిగా కృషి చేయాలని అరకు ఎమ్మెల్యే శెట్టి. పాల్గుణ సూచించారు. రాష్ట్ర అధిష్టానం ఆదేశాలు మేరకు వైసిపి నూతన మండల అధ్యక్ష , ఉపాధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా ఇక్కడి మండలంలోని అధ్యక్షుడిగా చిక్కుడు. మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శెట్టి. జగ్గు నాయుడులను ఎమ్మెల్యే క్యాంప్ హౌస్‌లో సోమవారం ఘనంగా ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. పార్టీ కొరకు నిరంతరం కృషి చేసే వ్యక్తులకు అధిష్టానం ఎప్పుడు గుర్తిస్తాదని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ఈశ్వరి వైస్ ఎంపీపీలు ఆనందరావు లలిత జడ్పిటిసి జానకమ్మ మార్కెటింగ్ చైర్మన్ రాజా రమేష్. స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి వైసిపి నాయకులు శ్రీరాములు శాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలను నివారిద్దాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భద్రతా చర్యలు చేపట్టాలని ఏపిఈపి డిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపునిచ్చారు. విశాఖలో ఉన్న సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ భద్రతాసూచనలను తప్పకుండా ఆచరిస్తామని విశాఖపట్నం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాద్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించామని ఇందులో భాగంగా సంస్థ పరిధిలోని 11 జిల్లాల్లో ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్లలోని వినియోగదారులకు, సిబ్బందికి విడి విడిగా భద్రతాసూచనలను ప్రత్యేకంగా తయారుచేసి వాటిని భద్రతా అవగాహనా రథం ద్వారా ప్రచారాన్ని ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ బి. రమేష్ ప్రసాద్, ఎ.వి.వి.సూర్య ప్రతాప్, సిజిఎంలు, విశాఖపట్నం సర్కిల్ ఎస్ఈ ఎల్.మహేంద్రనాద్, ఈఈలు బి.సింహాచలంనాయుడు, బి.కె.నాయుడు, పోలాకి శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలి

విశాలాంధ్ర - చీడికాడ: చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని తురువోలు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సోమవారం రిలేనిరాహారదీక్ష చేశారు. జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ చేస్తున్న యువగలం పాదయాత్రలో ప్రజాసమూహాన్ని చూసి బగ్గుం చేయాలన్న ఉద్దేశంతోనే వైకాపా ప్రభుత్వం టిడిపి నాయకులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నకిలీమద్యం అమ్మి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నాదన్నారు. తారక రామారిజరా వ్యయర్‌కు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పన్నిండులక్షలు50వేల రూపాయలు మంజూరు చేసి కోట్లాది రూపాయలు మంజూరు చేసినట్లు ప్రకటన చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో జనసేన పార్టీతో కలిసి తెలుగుదేశంపార్టీ గెలుపుజెండా ఎగరవేయడం ఖాయమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, కొల్లి సూరినాయుడు, గండి ముసలినాయుడు పాత్రుని సురేష్ , పైలా ముత్యాలనాయుడు, దొడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగుల నియోజకవర్గం కేంద్రంలో నారా చంద్రబాబు నాయుడుకి జరిగిన అన్యాయానికి, అక్రమ రిమాండ్‌కు నిరసనగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పివిజి.కుమార్ అధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిమ్మ చేస్తున్న సత్యమేవ జయతీ దీక్షకు మద్దతుగా సంఘీభావంగా సోమవారం దీక్ష చేపట్టారు. ముందుగా మాడుగుల సెంటర్లో ఉన్న గాంధీ బొమ్మ సెంటర్‌లను మహిళలందరూ ర్యాలీగా వెళ్లి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం వినూత్నంగా ఈ దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి సైకో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మొత్తాన్ని బంధించేసారని జైల్‌లో మహిళలు అందరూ కూర్చొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా మహిళా అధికార ప్రతినిధి పోలుపర్తి సత్యవతి, అనకాపల్లి జిల్లా పార్టీ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ జురెడ్డి చినమ్మలు, నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు కొల్లి వెంకటలక్ష్మి, నాగయ్యపేట సర్పంచ్ కర్రి పుష్ప, డిఫీట్ట్ ఎంపీటీసీ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ గోపాలపట్నం ఎమ్మెల్యే గణబాబు నివాసం వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండలపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

దీక్షకు మద్దతుగా విభిన్న ప్రతిభావంతులు నందవారపు సోములు తదితరులు నేను సైతం బాబుకోసం లో పాల్గొన్నారు.

పెదబయలు: చంద్ర బాబు దీక్షకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు చెయ్యాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో పాటు పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు మేరకు అరకు వ్యాలీ నియోజక వర్గం పెదబయలు మండల కేంద్రంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ 152 జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహం ముందు దీక్ష చేపట్టారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చంద్ర బాబు అక్రమ అరెస్టును ఖండించాలి ప్రజాస్వామ్యన్ని కాపాడాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు సుకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజక వర్గ టీడీపీ నాయకులు కార్యర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్టీ ఎస్సీ కమీషన్ సభ్యులు అబ్రహం, మండల అధ్యక్షులు సీకరి సుకుమారి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు , లక్ష్మణుడు, మాజీ ఎంపీపీ కొండయ్య, మాజీ సర్పంచ్ త్రినాథ్, సీనియర్ నాయకులు లొట్టి త్రినాథ్, అసెంబ్లీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రవి కుమార్, రైతు ఉపాధ్యక్షుడు భూషణ్ రావు, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బాకురు సర్పంచ్ వెంకట రమణ రాజు, దారెల సర్పంచ్ పాండు రంగస్వామి, షేక్ అబ్దుల్లా ,కొర్ర రాజారావు సికరి వెంకటేష్, మచ్చ కొండబాబు, భాస్కర్ రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్లోను, ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రి పట్టణంలోనూ చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం తెలుపుతూ తెలుగుదేశం పోలీట్ బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి తెలుగుదేశం పార్టీ మహిళలు, నాయకులతో సత్యమేవ జయతే సంఘీభావ దీక్షను చేపట్టారు. అయ్యన్న ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చిన మహిళలు, నాయకులు గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా ఏపీయూడబ్ల్యూజే, అనకాపల్లి ప్రెస్ క్లబ్ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక జార్జ్ క్లబ్ ఆవరణలో సోమవారం క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్ర శేఖర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, జిల్లా కార్యదర్శి కోరాడ చంద్రరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఆళ్ల వెంకట అప్పారావు, జిల్లా నాయకులు మల్ల భాస్కర్ రావులు మాట్లాడుతూ ముందుగా జిల్లా మహా సభను విజయవంతం అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అనకాపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అనకాపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సర్వారావు (అవ్వ)(జనసేన)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వేగి రామచంద్రరావు(సాక్షి), మరో ఉపాధ్యక్షులుగా మల్ల రాము (జ్యోతి), కోశాధికారిగా డి.రామచంద్ర రావు(విజన్), సహాయ కార్యదర్శులుగా మూర్తి(ఆంధ్రప్రభ), శరగడం సీతారాం (లీడర్), అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణారావు (విశాఖ సమాచారం), కార్యవర్గ సభ్యులుగా ఎం నారాయణమూర్తి (సాక్షి), కర్రి గంగాధర్ (లీడర్), బొద్దపు కిరణ్ (చైతన్య వారధి) గంగాధర్ (వైజాగ్ ఎక్స్‌ప్రెస్), పావాడ సన్యాసిరావు (లీడర్), బీమర శెట్టి గణేష్ (ఆంధ్రజ్యోతి), నంబారు సత్యారావు (వార్త) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు అనకాపల్లి ప్రెస్ క్లబ్ పటిష్టత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ముంబైలో మలబార్ నేషనల్ హబ్

విశాలాంధ్ర- విశాఖ సిటీ: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ ముంబైలో మలబార్ నేషనల్ హబ్ ప్రారంభించింది. 11 దేశాలలో 330కి పైగా షోరూములతో, ప్రపంచ వ్యాప్తంగా 6వ అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్ గా పేరుగాంచిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ 2025 ఆర్థిక సంవత్సరం నాటికి మహారాష్ట్రలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా 4,000 ఉద్యోగాలను సృష్టిస్తుందని సంస్థ అధినేత ఎంపీ అహ్మద్ చెప్పారు. ముంబై నగరంలోని అంధేరి ఈస్ట్ లో మలబార్ నేషనల్ హబ్ పేరుతో భారత వ్యాపార కార్యకలాపాలను కేంద్రీకరిస్తూ ఈ హబ్ ప్రారంభోత్సవం జరుపుకున్న సందర్భంగా ఈ ప్రకటన విడుదల చేసింది. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం పీ అహమ్మద్, మాజీ సభ్యుడు లోక్మత్ మీడియా గ్రూప్ చైర్మన్, విజయ్ దర్డా మలబార్ గ్రూప్ వైస్ చైర్మన్ కె.పి. అబ్దుల్ సలాం, డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ ఎం డీ అపర్ ఓ, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఎకె నిషాద్, కెపి వీరం కుట్టి, మాయింకుట్టి, అబ్దుల్ మజీద్, ఎక్ ఫైనల్, అబ్దుల్లా, వెస్ట్ రీజినల్ హెడ్ ఫమ్ అహమ్మద్, ఇతర అధికారిక ప్రముఖులు, మలబార్ గ్రూప్ మేనేజ్మెంట్ బృందం సభ్యులు, పరిశ్రమ భాగస్వాములు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితంగా కళాకారులకు గుర్తింపు కార్డులు

విశాలాంధ్ర - అరకులోయ: ఆదివాసి గిరిజన సంఘం పోరాట ఫలితంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గల ఆదివాసి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడానికి అధికారులు ప్రకటించడం హర్షనీయమని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ అన్నారు. సోమవారం అరకులోయ మండల కేంద్రంలో గల గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదివాసి కళాకారులకు గుర్తింపుకార్డు ఇచ్చి కళాకారులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రతి ఒక కళాకారుడికి 5వేలు పెన్షన్‌తోపాటు బస్సు రాయితీలు కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనసంఘం మండల అధ్యక్షులు జి.బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

మంతూరులో అన్నసమారాధన

విశాలాంధ్ర - దేవీపట్నం: మండలంలోని ఇందుకూరు ఆర్అండ్ ఆర్ కాలనీలో గణపతి నవరాత్రులు సందర్భంగా తొమ్మిది రోజులపాటు గణపతి పూజలు నిర్వహించి 9వ రోజు గణపతి నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిపించారు. తదుపరి దాతల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదాలు స్వీకరించారని కమిటీ సభ్యులు తెలియజేశారు.

అప్పలనాయుడు కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండలంలో వాకాపల్లి గ్రామ జనసేన నాయకుడు పెంటకోట అప్పలనాయుడు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అప్పలనాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అతని కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతపై ర్యాలీ

విశాలాంధ్ర - మాకవరపాలెం: విద్యుత్ భద్రతపై విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం నుండి కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టిన వారంతా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎఇ బాలకృష్ణ మాట్లాడుతూ ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడినా పెట్టుకోకుండా వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్ష జెఎసి జిల్లా అధ్యక్షులు మండి అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. జెఎసి మండల అధ్యక్షుడు ఎస్.గౌరి శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహనికి సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులు శాంతియుతంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేసి మినిమం టైమ్స్ స్కేల్ ను అమలు చేయాలని అన్నారు. బకాయి పడ్డ మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాంగి సూర్య నారాయణ కె.ప్రసాద్ జి.ఈశ్వర్ రావు కె.హరి,శకుంతల,కాంతమ్మ,కామేష్ తదితరులు పాల్గొన్నారు.

"అరకు"లో స్వచ్ఛ సంకల్పం



విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని అరకు సంత బయలు గ్రామపంచాయతీ కేంద్రంలోని సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛభారత్ స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీ సర్పంచ్ జి.శారద, జడ్పిటిసి సభ్యురాలు సిహెచ్ జానకమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వరాహనమ్మలు పాల్గొని గ్రామంలోని పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అబ్దుల్లా, వెటర్నరీ సిబ్బంది శెట్టి రమేష్, గ్రామ వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

లింబగుడలో రైతులకు పట్టాల పంపిణీ



విశాలాంధ్ర- అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల సుంకరమెట్ట పంచాయతీ లింబగూడ గ్రామంలో ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వేలో భాగంగా గ్రామంలో గల 23 మంది రైతులకు సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు ఆధ్వర్యంలో సోమవారం భూమి పట్టాలను పంపిణీ చేశారు. రీ సర్వేలో భాగంగా గ్రామకంఠం భూములు స్మశాన వాటికలు వంటి సమస్యలు కూడా పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బురిడీ ఆశలత, గృహసారధి రాధ, విఆర్ఓ,వాలంటరీ బాబురావు, పాంగి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసులకు, యువకులకు మధ్య వాగ్వివాదం, తోపులాట

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వినాయక నిమర్జనం సమయంలో పోలీసులకు, గ్రామంలోని కొంతమందికి మధ్య వాగ్వివాదం, తోపులోట చోటుచేసుకుంది. పోలీసు విధులకు ఆటంకం కలిగించారంటూ ఆరుగురు పై కేసు నమోదు చేసినట్లు సీఐ పి. అప్పలరాజు తెలిపారు. వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న సందర్భంలో పోలీసులు చెప్పినట్లుగా నిర్వహకులు వినకపోవడంతో పోలీసులకు, గ్రామానికి చెందిన కొంతమందికి మధ్య వివాదం, తోపులాట చోటు చేసుకుంది. పోలీసు జీపు ముందు కూర్చుని గ్రామానికి చెందిన కొందరు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో పోలీసులకు స్వల్పపాటి గాయాలు అయినట్లు సమాచారం.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో -విశాఖపట్నం: అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ కాంశ్య విగ్రహానికి సంస్థ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు బి.రమేశ్ ప్రసాద్, ఎ.వి.వి.సూర్యప్రతాప్, సిజిఎం లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, డి.సుమన్ కళ్యాణి, ఓ.సింహాద్రి, బి.రామచంద్రప్రసాద్, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బందితో పాటు విశాఖపట్నం సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురం: గాంధీ జయంతి సందర్భంగా ఆనందపురం మండలం జనసేన పార్టీ రూరల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి, అలాగే గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా మహాత్ముని జీవిత విశేషాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు మజ్జి శ్రీను, తమ్మిన అప్పలరాజు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, తాడివాడ శివకృష్ణ, బొద్దాపు గోవింద్, కోరుకొండ మూర్తి, బాలు, పరిమి భువనేశ్వరి, బంగారు నాయుడు ,సురేష్, అక్కిరెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: చింతూరు సెంటర్లో సోమవారం గాంధీ జయంతిని తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల ధరించిన తర్వాత ఒకరోజు దీక్షలో నాలుగు మండలాల కార్యకర్తలు కూర్చోవడం జరిగింది.

విశాఖ సిటీ: మహాత్మా గాంధీ విగ్రహానికి దండ వేసే అర్హత వైసిపి పార్టీకి లేదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. సోమవారం ఉదయం ఆయన మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అని చెబితే , ప్రస్తుతం వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు గాంధీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా చెడు చూడు, చెడు విను, చెడు మాట్లాడు అనే రీతిలో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి. వసంతరావు 14వ వార్డ్ టిడిపి అధ్యక్షులు, ఆలూరి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: అహింసను పాటించడంలో, సత్యాన్ని పలకడంలో, విలువలను ఆచరించడంలో ప్రజలంతా గాంధీజీని ఆదర్శంగా తీసుకొని నడవాలని ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ పైడి హేమలత అన్నారు. స్థానిక మల్కాపురంలోని ప్రకాష్ నగర్‌లో గల శాఖా గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. జాతీయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చి దేశానికి స్వతంత్రాన్ని తీసుకురావడంలో గాంధీజీ పాత్ర మరువలేనిది అని ఆమె అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు సుంకర చలపతిరావు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రముఖ గాంధేయ వాది కె.సత్తిరాజు, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి, గ్రంథాలయ అధికార వి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.

పెదగంట్యాడ: మహాత్మా గాంధీజీ 154 వ జయంతి వేడుకలు ట్వింకిల్ విద్యానికేతన్‌లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ మేడమ్ బి.శాంతి పాల్గొని జాతిపితకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతు గాంధీజీ బ్రిటీష్ వారి నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాదించిన నాయుకులలో అగ్రగణ్యుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు రాళ్ల పాల్గొన్నారు.

75వ వార్డులో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భముగా 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనముగా నిర్వహించడం జరిగింది. 75వ వార్డు కార్పొరేటర్ దంపతులు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైన వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, ములకలపల్లి పెంటయ్య, అండి బోయిన రాము నాయుడు,ముద్దుర్తి సాంబ శివ రావు, పులి శ్రీరామ రెడ్డి,సుడుమల్ల ప్రసాద్, పెద్దాడ సోము నాయుడు, శ్రీముసిరి శ్రీనివాసరావు, మొల్లి రమణ, అప్పల రాజు, సింహాద్రి, జనసేన నాయకులు కోన చిన అప్పారావు, నీలాపు శ్రీనివాస రెడ్డి, ఉరుకుటి రమణయ్య,, ముల కలపల్లి వంశీ, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దేవరాపల్లి: జాతిపిత గాంధీజీ జన్మదిన కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువా క్యాంపు కార్యాలయంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛభారత్ సాకారానికి పాటుపడాలన్నారు. ఆ మహనీయుల అడుగుజాడలలో శాంతి సౌభ్రాతృత్వం కొరకు కృషి చేయాలన్నారు. అంతకముందు స్వగ్రామం తారువలో గ్రామస్థులతో కలిసి 5 కిలోమీటర్ల వరకు ఉదయం 8 గం.నుండి 12గం. వరకు శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో ఓ.ఎస్.డి.,ఎమ్.పోలినాయుడు. పి.ఏ,గవిరెడ్డి చిట్టిబాబు, గ్రామ కార్యదర్శి అప్పల నాయుడు , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వి. ఆర్. పురం: సత్యం ధర్మం అహింస మార్గాలను అనుసరించిన జాతిపిత మహాత్మా గాంధీ అని జెడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి అచ్చి రాజ్, సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, పాయం రామారావు, హరిబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: అహింసా మార్గం లో మనకు స్వాతంత్రాన్ని సాధించి మన జాతిపితని మార్గదర్శిగా చేసుకొని, మనం మన సంస్థల అభివృద్ధి కి నిజాయితీగా కృషి చెయ్యాలని విద్యుత్ సరఫరా జోన్ 3 ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో మధురవాడ కార్యాలయం వద్ద సోమవారం మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మధురవాడ 5,7వార్డుల లో పలుచోట్ల గాంధీ జయంతిని నిర్వహించారు. ఆ వార్డుల టీడీపీ కార్పొరేటర్లు హేమలత, మంగమ్మల ఆధ్వర్యంలో టిడిపి నిర్వహించిన కార్యక్రమాలలో తమ నాయకుడు చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును ఖండించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో 7వ వార్డులో ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

రావికమతం: గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా సోమవారం కొత్తకోట ప్రాథమిక పాఠశాల (పెద్దబడి) నందు తాసుబల్లి ఫౌండేషన్, నర్సీపట్నం రోటరీ క్లబ్ ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఇలియాస్ మొహమ్మద్ ప్రారంభించగా కొత్తకోట ఎస్సై విభీషణరావు, రోలుగుంట ఎస్సై నాగ కార్తీక్ లు కూడా పాల్గొని గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కొత్తకోట ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రౌండ్ బాయ్స్, శ్రీ శాంతి ఆటో యూనియన్, ఫ్రెండ్స్ ఫర్ లైఫ్, జై హనుమాన్ సేవా సంఘం, యువ కీర్తి యూత్ ,స్వామి వివేకానంద యూత్, హెల్పింగ్ హాండ్స్ గ్రూపుల సహకారాలతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎస్సై నాగ కార్తీక్ గారు రక్తదానం చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పచిగోళ్ల నారాయణరావు, తాసుబెల్లి ఫౌండేషన్ సభ్యులు పరవాడ నరసింహమూర్తి, కియా అధ్యక్షులు పైల సత్యనారాయణ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అరకులోయ: మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను ఆమ్‌ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి తెలగంజి సుజాత ఆధ్వర్యంలో అరకులోయ పట్టణ కేంద్రంలో గల గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ మైదానం సమీపం రోడ్డుకు ఇరువైపుల పేరుకుపోయిన చెత్తను పూడ్చి శుభ్రపరిచారు. అనంతరం పండ్లను మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి మొస్య సుజాత సల్మాన్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం చుట్టూ పిచ్చి పొదలతో ఉన్న అధికారులు రాజకీయనాయకులు పటించుకోకపోవడం తనను కలిచివేసిందన్నారు.గాంధీ చెప్పినట్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలంటే చీపురు పట్టాలని అలాగే నేడు మన ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ చెప్పినట్లు ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో ఉన్న అవినీతిని అంతం చేయడానికి, అలాగే అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ చీపురు చేత పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హుకుంపేట, దుంబ్రిగుడ, అరకులోయ మండల నాయకులు భీమల, సమ్యూల్ , ఇసాక్ ప్రసాద్,మహేష్, స్టీఫెన్, రాధిక, లక్ష్మి,బాబురావు మోహన్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పాయకరావుపేటలో ఘనంగా జరుపుకున్నారు. పాయకరావుపేటలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేశారు. ఉప సర్పంచ్ భర్త జగతా శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు నారపురెడ్డి పద్మావతి, మలిపెద్ది వెంకటరమణ, పెంకే గోవిందు, ధనిశెట్టి మహేష్, పిరాధి రాజు, జగతా శ్రీను, తాటిపాక లోవరాజు, తుమ్మలపల్లి సతీష్, దేవు వినోద్, పెదిరెడ్డి బాబూరావు, ముక్కుడుపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు. అరెస్టు చేసిన చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బొంది కాశీవిశ్వనాద్, జూరెడ్డి ప్రసాద్, పెదిరెడ్డి నాగ వెంకట రమణ, మలిపెద్ది వెంకటరమణ,

గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, కట్టా శ్రీను, పెదిరెడ్డి బాబూరావు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పిరాధి రాజు, సలికే అచ్చియ్య, జొన్నకూటి సూరిబాబు, తుమ్మలపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పిసిపి డెలిగేట్ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, కర్రి హేమంత్, సుబ్బరాజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని శ్రీరాంపురం, వెంకటనగరం, పెంటకోట, కేశవరం, రాజవరం సచివాలయాల్లో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజవరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ గోసల అమ్మాజి, గోసల రమణ, ఈఓపీఆర్‌డి వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుక మరియు రక్తదాన శిబిరం జనసేన ఆధ్వర్యంలో మధురవాడ నగరంపాలెం రోడ్డులో ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు నక్కా శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి స్థానిక టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. ముఖ్యఅతిథులుగా జనసేన భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త పంచకర్ల సందీప్, సీనియర్ నాయకులు ఈ.ఎన్.ఎస్.చంద్రరావు, నాగోతి నర్సినాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పిల్లా వెంకటరావు, జీవీఎంసీ 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, పిల్లా నర్సింగరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 250 మంది రక్తదానం చేశారు. రక్తసేకరణలో ప్రధాన భూమిక పోషించిన లయన్స్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు, వారిసిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సేకరి శ్రీనివాస్, దేవి యాదవ్,ఆకుల శివ, అప్పల రెడ్డి,వి కొండయ్య,ఎస్.వి.రమణ, మిలటరీ రమణ, టిడిపి నాయకులు కానూరి అచ్యుత్, దుర్గా పాల్గొన్నారు.

హుకుంపేట: మహాత్ముని ఆశయ సాధనకై మనమందరం కృషి చేయాలని ఎంపీపీ కూడ రాజబాబు కోరారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధి విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించి ఎన్నోసార్లు చెరసాలలో బందీ కాబాడి స్వాతంత్రం తెచ్చినటువంటి మహనీయుడు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరా జ్యం కోసం మనమందరం ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటిసి సభ్యులు రేగం మత్యలింగం, స్థానిక ఎంపీడీఓ రోనాంకి వెంకటరావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఒంటబు శామ్యూల్, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, ఈవోపీఆర్డి అశోక్ కుమార్, ఎన్ఆర్ ఈజీఏ ఏపీవో మూర్తి, ఈ.సి. వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు అనిల్, వి ఆర్ పి కొమ్మ సింహాచలం, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి : శాంతియుత పోరాటం ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన దార్శనికుడు జాతిపిత మహాత్మా గాంధీ అని బోయవీధి గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీడు, అరసవిల్లి పోలిరాజు, చింతల ఎల్లయ్య అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని భీమిలి జోన్ 3వ వార్డు బోయవీధి గ్రామంలో గ్రామ పెద్దలు, జాలారుల సంక్షేమ సంఘం సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో బాపూజీకి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు జాలారుల సంక్షేమ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మహాత్మా గాంధీజీ సూచించిన అహింస, సత్య సాధన, గ్రామ స్వరాజ్యాల కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాతిపిత గాంధీజీ, భారత ద్వితీయ ప్రధాని బహదూర్ శాస్త్రిల జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి గాంధీ, శాస్త్రీల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛభారత్ సాకారానికి పాటుపడాలన్నారు. ఆ మహనీయుల అడుగుజాడలలో శాంతి సౌభ్రాతృత్వం కొరకు కృషి చేయాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి గాంధీజీ, శాస్త్రీజీలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్, ఇతర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



జీ కే వీధి : - జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి అందించిన అహింస నినాదం అందరికీ ఆదర్శం కావాలని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మినుముల శ్రీనివాస్ పాత్రుడు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతిని పురస్కరించుకుని తోటి అధ్యాపకులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింస, సత్యం ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవాలని దేశ ప్రజలందరికీ సూచించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. ఆనాటి మహనీయులు పోరాటాల త్యాగ ఫలితమే నేడు దేశ ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించడం అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మన జన్మ హక్కని ఆయన గుర్తు చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యను అభ్యసిస్తే దేశానికి ఉపయోగపడే భావిభారత పౌరులుగా, ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఆయన సూచించారు. అనంతరం కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి రమణ, కళాశాల అధ్యాపకులు జగదీష్, ఈశ్వర్, సతీష్, రవీంద్ర, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



సీపీఐ నేత మంగరాజు ఆశయాలను నెరవేర్చాలి

విశాలాంధ్ర - ఎటపాక: సీపీఐ నేత మంగరాజు ఆశయాలను నెరవేర్చాలని ఎంపిటిసి కంటే రాజు, సిపిఐ మండల కార్య దర్శి నాగరాజు, వెంకన్న బాబు అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, సిపిఐ నేత మంగరాజు స్తూపానికి నివాళులు అర్పించి మాట్లాడారు. ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సోమవారం సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమర జీవి కామ్రేడ్ కందుకూరి మంగ రాజు జయంతి సందర్భంగా ఆయన స్థూపానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం కోసం అలుపెరుగని పోరాటం చేశారని, నేడు అయన మన మధ్య లేకపోవడం బాధాకరమని, ప్రతి నిర్వాసితుడు గుండెల్లో నిలిచి పోయే నాయకుడు మంగ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ, సర్పంచ్ గడ్డం భద్రమ్మ, మాజీ ఎంపిటిసి పసుపులేటి ముత్తయ్య, సీపీఐ నాయకులు పూసా రాఘవలు, దుర్గా, చంటి, సుబ్బారావు, సత్య రాజు,గడ్డం వెంకటేష్,వెంకట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

అరకు వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి రేసులో

సురేష్ కుమార్ ముందంజ..?

విశాలాంధ్ర బ్యూరో -పాడేరు: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి లేదా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంపీ అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెడబరికి సురేష్ కుమార్ ను ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు ఇప్పటికే పార్టీ వర్గాలు ఒక నిర్ణయానికి వచ్చినట్టు ప్రచారం జరుగుతుంది. గత కొన్ని నెలలుగా పార్టీ అధిష్టానం నిర్వహించిన వివిధ సర్వేల్లో సురేష్ కుమార్ కు సానుకూల నివేదికలు వచ్చినట్టు తెలుస్తోంది. తెడబరికి సురేష్ మార్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో పనిచేస్తూ, ఆదివాసి గిరిజన ఆశ్రమ పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారు. తదుపరి సిపిఎం పార్టీలో చేరి జిల్లా స్థాయిలో క్రియాశీలక పాత్ర పోషించారు. గిరిజన చట్టాలు పరిరక్షణకై పాటుపడ్డారు. కొంతకాలం తర్వాత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైయస్ మరణాంతరం చోటుచేసుకున్న పరిణామాలు నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో అప్పటి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిడారి సర్వేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపునకు విశేషంగా కృషి చేశారు. గత ఎన్నికల్లో కూడా ప్రస్తుత అరకు ఎమ్మెల్యే, ఎంపీల విజయంలో ప్రధాన పాత్ర పోషించారు. పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీ బలోపేతానికి కృషిచేసిన సురేష్ కుమార్ పనితీరు గమనించిన అధిష్టానం ఆయన సతీమణి లిల్లీ కు ఎస్టీ కమిషన్ మెంబర్ గా అవకాశం కల్పించింది. ఆదివాసి సమస్యలపై సురేష్ కుమార్ కి ఉన్న అవగాహన, సమస్యలపై పోరాటపటిమ, ఏయూ విద్యార్థిగా మన్యంలో బాక్సైట్ తవ్వకాలకి వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడము, సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొనడం ఇవన్నీ ఆదివాసీల్లో సురేష్ కుమార్ కి ఒక ప్రత్యేక స్థానం సంపాదించి పెట్టాయి. విద్యావేత్త కావడంతో పాటూ పలు కలిసొచ్చే అంశాలన్నీ ఈయన అభ్యర్థిత్వానికి బలం చేకూరాలే చేశాయి. తెడబరిక సురేష్ కుమార్ ప్రస్తుతం వైసీపీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా పనిచేయడంతో పాటు డాక్టర్ వైయస్సార్ టి ఎస్ ఆర్ పేరుతో చారిటబుల్ ట్రస్టును నెలకొల్పి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

విత్తనాల బంతులతో విశాఖను హరిత వనం చేద్దాం



మేయర్ జి హరి వెంకట కుమారి, రియర్ అడ్మిరల్ మనీష్ శర్మ, ఎన్.ఎం , చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ ఆపరేషన్స్, హెచ్ క్యూ ఈ ఎన్ సి సమక్షంలో కమోడోర్ దిలీప్ సింగ్, ఎన్.ఎం, ఐ ఎన్ ఎస్ డేగా కమాండింగ్ ఆఫీసర్, డిప్యూటీ మేయర్ శ్రీధర్, జివిఎంసి అదనపు కమిషనర్ శ్రీనివాస్. సీఎంఓహెచ్ నరేష్, హార్టికల్చర్ అధికారి ధమోదర్, గ్రీన్ క్లైమేట్ టీమ్ ప్రతినిధి జే వి రత్నం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విత్తనాల బంతులతో విశాఖను హరిత వనం చేద్దాం అని జీవిఎంసి మేయర్, గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. భారత నావికా దళానికి చెందిన నాలుగు హెలికాప్టర్ల ద్వారా సీడ్ బాల్స్ ఏడు కొండలు మీద వేయడం ఆనందదాయకం అన్నారు. విశాఖపట్నం చుట్టుపక్కల హరితవనాన్ని పెంచేందుకు హెలికాప్టర్ల ద్వారా విత్తన బంతులు చల్లడం జరిగిందన్నారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, తూర్పు నౌకాదళ కమాండ్ లు సంయుక్తంగా గాంధీ జయంతి సందర్భంగా విత్తన బంతులు నాలుగు హెలికాప్టర్ల ద్వారా కొండలపై చల్లడం జరిగింది. సీడ్ బాల్స్ తో కూడిన నౌకాదళ హెలికాప్టర్లను విశాఖపట్నం

సరియాపల్లిలో బాలిక హత్య

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల పరిధిలో గల బంగారుమెట్ట పంచాయతీ సరియాపల్లి గ్రామంలో జరిగిన బాలిక హత్య సంఘటనకు సంబందించి స్థానిక ఎస్సై వివరాలు అందించారు. సరియాపల్లికి చెందిన భర్త భాస్కరరావు, భార్య నిమ్మలమ్మలు ఎప్పుడు గొడవ పడుతూ ఉండేవారు. భర్త భాస్కరరావు తాపీ పనులకు ప్రతిరోజు ఉదయం వెళ్లి సాయంత్రం వస్తూ ఉండేవాడు. తన మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూసేది కాదు. దీంతో భాస్కరరావు తన కుమారుడిని అరడకోట పంచాయతీ వందిగుంట ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించాడు. రెండేళ్ల వయసున్న కుమార్తె హర్షిణిని పాఠశాలకు పంపడం వీలుకానందున తన తల్లి దగ్గరే ఉంచాడు. అయితే రెండవ భార్య అయిన నిమ్మలమ్మ తన తల్లితో మొదటి భార్య పిల్లల విషయమై తరచూ గొడవలు పడుతూ ఉండేదు. ఇదిలా ఉండగా... ఆదివారం తనకు కూలి పని ఏమీ లేకపోవడంతో మధ్యాహ్నం 2గంటల సమయంలో సోలగంపుట్ గ్రామంలో జరిగే వాలీబాల్ ఆటను చూసేందుకు వెళ్లాడు. తిరిగి సాయంత్రం మూడు గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో రెండవ భార్య అయిన నిమ్మలమ్మ, కుమార్తె హర్షిని ఎవరు లేకపోవడంతో ఇంటి చుట్టూ ప్రక్కల వారిని అడిగాడు. భార్య నిమ్మలమ్మ నా కుమార్తె అయిన హర్షిణిని తీసుకుని కొండపైకి వెళ్లినట్లు చుట్టు ప్రక్కల వారూ చెప్పారు. నేను అంతా వెతికిన ఎక్కడ కనిపించకపోవడంతో తర్వాత పొలానికి వెళ్లి చూడగా నా భార్య నిమ్మలమ్మ తన చిన్న కుమార్తెతో ఉన్నదని, నిమ్మలమ్మను పిలిచి హర్షిని ఎక్కడ అని ప్రశ్నించగా తనకు ఏమీ తెలియదని చెప్పడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి గట్టిగా మందలించడంతో హర్షిణి ని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్దేశంతో హర్షినిని చంపాలనే నిశ్చయించుకుంది. గ్రామ సమీప కొండ వద్దకు తీసుకుని వెళ్లి హత్య చేయాలని ఉద్దేశంతో పీకను గట్టిగా చేతులతో పిసికి చంపి వేసి చివరిగా ఒక రాయిని పీక మీద పెట్టి కాలుతో తొక్కి చంపేసింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యుల వద్ద నిమ్మలమ్మ అంగీకరించింది. నిమ్మలమ్మపై పోలీసులకు భర్త భాస్కరరావు ఫిర్యాదు చేశాడు. బాలికమృతదేహాన్ని పోర్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని తండ్రి, కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్సై కె. రవీంద్ర తెలిపారు.

ఘనంగా కాండ్రేగుల చందు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మునగపాక: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, యువ రాజకీయ నాయకుడు, సంఘ సేవకుడు కాండ్రేగుల చందు జన్మదిన వేడుకలు ఎలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. ముందుగా మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామంలో జరిగిన వేడుకల్లో భారీ స్థాయిలో ప్రజలు హాజరై చందును ర్యాలీగా గ్రామంలోకి తోడుకొని వెళ్లారు. అక్కడ జరిగిన కేక్ కటింగ్, సేవా కార్యక్రమాల తర్వాత భారీ స్థాయిలో ఓపెన్ టాప్ జీపు పైనుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.వాడ్రపల్లిలో ఉన్న విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం నాగులపల్లిలో జరిగిన చీరలు పంపిణీ, మెడికల్ కార్యక్రమాల్లో పాల్గొని చీరలు, మందులు పంపిణీ చేశారు. అనకాపల్లిలో వైసీపీ నాయకులతో కలిసి దైవదర్శనం, ప్రభుత్వ ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సాయంత్రం ప్రైవేట్ హోటల్ లో జరిగిన కార్యక్రమంలో చందు అభిమానులు భారీ స్థాయిలో పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. చందు యువ సేన ఆధ్వర్యంలో నాగలాపల్లో భారీ స్థాయిలో ఊరేగింపు కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన కాపల్లి సత్యదేవ్ హాస్పిటల్ చైర్మన్ బొడ్డేడ నరసింహారావు, వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, బొడ్డేడ బుజ్జి, కాండ్రేగుల ప్రకాష్, మల్ల సుబ్బు, సాయి, మోదు నాయుడు, మణికంఠ, రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు సివిల్స్ శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో -పాడేరు: నిరుద్యోగ గిరిజన యువతకు సివిల్స్ శిక్షణ అందిస్తున్నామని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ వెల్లడించారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేఖ రుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగా సివిల్స్ శిక్షణను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈనెల 3 వ తేదీ నుండి 7 వ తేదీ సాయంత్రం 4గంటల వరకు సివిల్స్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. 15వ తేదీన మొదటి దశ రాత పరీక్ష నిర్వహించి 18న ఫలితాలు వెల్లడిస్తామని తెలియ జేసారు. 22 వతేదీన రెండవ దశ పరీక్ష నిర్వహించి 2న ఫలితాలు ప్రకటిస్తా మన్నారు. రెండవ దశ పరీక్షలో నెగిటివ్ మార్కులు విధానం అమలు చేస్తామన్నారు. 24 వ తేదీన ఫలితాలు, 27,28 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించి 50 మంది అభ్యర్థులను సివిల్ కోచింగ్ కి ఎంపిక చేసి 9 నెలలు ఉచిత, వసతి, భోజన సదుపాయంతో శిక్షణ అందిస్తామన్నారు.

అరకు కాఫీకి ఫైన్ కప్ అవార్డు

ప్రపంచ కాఫీ పోటీలలో 12 ఏళ్ల తరువాత గిరిజన కాఫీకి అవార్డు దక్కిందన్నారు. సెప్టెంబరు 25 నుండి 29 వతేదీ వరకు బెంగుళూరు లో నిర్వహించిన ఫైన్ కప్ పోటీలలో ఐటిడిఏ. జిసిసి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున కాఫీ పెవివిలియన్ ఏర్పాటు చేసామన్నారు. ఈ పెవిలియన్లో భారత దేశం నుండి కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు, కాఫీ సాగు చేస్తున్న 10కిపైగా ఇతర దేశాల నుండి ప్రతి నిధులు పాల్గొన్నారని, పెదబయలు మండలం లక్ష్మిపురం పంచాయతీ కప్పల గ్రామానికి చెందిన కిల్లో అశ్విని ఆర్గానిక్ కాఫీ సాగుచేసి కాఫీ పోటీలలో బెస్ట్ వాష్డ్ అరబికా అవార్డు ఫైన్ కప్ అవార్డు) సొంతం చేసుకున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ సహాయ సంచాలకులు ఎస్ . అశోక్ తదతరులు పాల్గొన్నారు.